www.prajasakti.com

# ప్రజాశక్తి

బుధవారం 30 ఆగస్టు 2023

5

కాకినాడ



## క్లారినెట్ విద్వాంసుడు వెంకట్రావు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు



క్లారినెట్ విద్వాంసుడు, తాళ్లరేవు మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షులు, కోరంగికి చెందిన పేరూరు వీరవెంకటసత్యనారాయణ(వెంకట్రావు) మంగళవారం ఆకస్మికంగా మరణించారు. ఎందరికో సంగీతాన్ని నేర్పి విద్వాంసులుగా చేసిన వెంకట్రావు మరణం తీరనిలోటని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు అన్నారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వెంకట్రావు మృతికి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.నాని సంతాపం తెలిపారు.

# పేదల సొంతింటి కల నెరవేస్తున్నాం

### ఇన్‌ఛార్జి మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - కాకినాడ

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ విధానగౌతమి సమావేశ మందిరంలో కాకినాడ గ్రామీణ నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రి అప్పలరాజు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. కాకినాడ ఎంపీ వంగా గీత, జెసి ఎస్.ఇలక్కియా, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు, ఎంఎల్‌సి కె.పద్మశ్రీ, కాకినాడ ఎస్ఎఎస్.సత్యనారాయణ, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ పథకాలు, హౌసింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, రీసర్వే, మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్య శాఖలలో సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో కాకినాడ గ్రామీణ నియోజకవర్గాన్ని ముందు నిలిపేందుకు అధికారులంతా సమష్టిగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించి, భూసేకరణ చేసి పేదలకు సొంతింటి కల నెరవేర్చిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

కాకినాడ గ్రామీణ నియోజకవర్గానికి సంబంధించి ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు ప్రణాళికబద్ధంగా, సమన్వయంతో పనిచేసి ఖరీఫ్‌లో చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎంఎల్ఎ కురసాల కన్నబాబు మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ అనేక నూతన సంస్కరణలకు నాంది పలికారన్నారు. నియోజకవర్గంలో కొన్ని కాలనీలు భారీ వర్షాలు, వరదల సందర్భాల్లో ముంపుబారిన పడుతున్నాయన్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జెసి ఇలక్కియా మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు సమావేశంలో లేవనెత్తిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిపిఒ పి.త్రినాథ్, కాకినాడ గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

# మోడీ హయాంలో పేదలపై భారాలు

### సిపిఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్

ప్రజాశక్తి - కాకినాడ

మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలో పేదలపై వివిధ రకాల భారాలు పెరిగాయని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరభేరి ప్రచార పోస్టర్‌ను మంగళవారం సుందరయ్య భవన్‌లో సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ మోడీ గద్దెనెక్కిన తర్వాత పేదలు, మధ్యతరగతి ప్రజానీకంపై భారాలు పెరిగాయన్నారు. గ్యాస్‌తో పాటు పెట్రోల్, డీజిల్ ధరలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. ఈ కాలంలో కూరగాయల ధరలు, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. తిండి గింజలు, పప్పు దినుసులు అక్రమంగా దాచి కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచుతున్నారన్నారు. ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. వివిధ శాఖల్లో పోస్టులను భర్తీ చేయకపోవడంతో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తామని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన జగన్ వాటిని గాలికొదిలేశారన్నారు. ఇప్పటికే ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువులు, విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోతే పాలకులకు ప్రజలు తగిన సాస్తి చేస్తారని హెచ్చరించారు. ఈ నెల 30 నుంచి సెప్టెంబర్ 4 వరకు జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దువ్వా శేషబాబ్జి, కెఎస్.శ్రీనివాస్, కె.వీరబాబు, సిహెచ్.రమణి, సిహెచ్.అజయ్ కుమార్, టి.రాజా, ఎం.జి.సూరిబాబు, సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

కేంద్ర, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, నిరుద్యోగం అధికధరలు విద్యుత్ ఛాలకు వ్యతిరేకంగా సిపిఎం సమరభేరి ప్రచార ఉద్యమం ఆగస్టు 30 నుండి ప్రారంభం అవుతుందని నగర ప్రజలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జీ పిలుపు ఇచ్చారు. సోమవారం సుందరయ్య భవన్‌లో కె.సత్తిరాజు అధ్యక్షతన సిపిఎం నగర విస్తత సమావేశం జరిగింది. ముందుగా విద్యుత్ పోరాట అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా శేషబాబ్జి మాట్లాడారు. అధికధరలు, నిరుద్యోగం, విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4 వరకు సిపిఎం సమరభేరి ప్రచార ఉద్యమం జరుగుతుందన్నారు. నగర ప్రజలంతా జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ప్రచారోద్యమ కార్యచరణను ప్రకటించారు. ఈ సమావేశంలో మలక వెంకటరమణ, దుంపల ప్రసాద్, సిహెచ్.వేణు, కె.సత్తి బాబు, సూరిబాబు, భూలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




సిపిఎం నగర కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న శేషబాబ్జి

# డిసిఎల్‌ను సస్పెండ్ చేయాలి

**రాజమండ్రి పేపర్‌మిల్లు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి**

**డిసిఎల్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల ధర్నా**

ప్రజాశక్తి - కాకినాడ

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆంధ్రాపేపర్ లిమిటెడ్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలను తక్షణం నిర్వహించాలని, యాజమాన్య అనుకూల వైఖరి అవలంభిస్తున్న డిసిఎల్‌ను సస్పెండ్ చేయాలని పేపర్‌మిల్లులోని 8 కార్మిక సంఘాల నాయకులు, కేంద్ర కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాకినాడ డిసిఎల్ కార్యాలయం వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. ఆంధ్రా పేపర్ మిల్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలు దాదాపు నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇటీవల 2023 మార్చి నుంచి తిరిగి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారన్నారు. కాని యాజమాన్యం హైకోర్టుకు వెళ్లిందనే సాకు చెప్పి ఎలాంటి రాతపూర్వక ఆదేశాలు లేకుండానే (మే 11నాటికి) కాకినాడ డిసిఎల్ లక్ష్మీనరసయ్య ఎన్నికల ప్రక్రియ అర్థాంతరంగా నిలిపేశారన్నారు. సెక్షన్ 9ఎ ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం యూనియన్ల సభ్యత్వ తనిఖీ చేసిన డిసిఎల్ విజయవాడలోని లేబర్ కమిషనర్‌కు రాతపూర్వకంగా నివేదిక ఇచ్చారన్నారు. ఈ నివేదిక చట్టబద్ధంగా లేదని, చట్టవ్యతిరేకమైన పద్ధతులు అవలంభించారని




డిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

స్వయంగా కార్మికశాఖ కమిషనర్ పేర్కొన్నారన్నారు. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రాజమండ్రి పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిసిఎల్‌ను ఆదేశాలు వచ్చినట్టు తెలిసిందన్నారు. దాదాపు నెలరోజులు పైబడినా ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా పరిశ్రమలో యాజమాన్యానికి, వారి అనుకూల సంఘాలకు లాభం చేకూర్చే పద్దతిలో డిసిఎల్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు ఆలస్యం కావడంతో వేతన ఒప్పందం కూడా ఆలస్యమైందన్నారు. కాకినాడ డిసిఎల్ వైఖరి పరిశ్రమలో కార్మికుల్లో తీవ్ర అశాంతికి, అలజడికి కారణమవుతోందన్నారు. తక్షణమే డిప్యూటీ కమిషనర్ స్పందించి డిసిఎల్‌ను సస్పెండ్ చేయాలన్నారు. ఆ స్థానంలో మరొక సీనియర్ అధికారికి ఆ బాధ్యతలు అప్పగించి పేపర్ మిల్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు గోదావరిజిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాక మధు, ఎస్ వెంకటేశ్వరరావు, చక్రధర్, ఎఐటియుసి నాయకులు ఎ.సత్యనారాయణ, ఎం.కృష్ణ, జిఎ.రామారావు, కె.రామకృష్ణ, స్టాఫ్ అండ్ వర్కమెన్ వెల్ఫేర్ నాయకులు డి.సత్యనారాయణ ఎం.శేఖర్, ఎం.వేణు, ఆర్.సత్యనారాయణ, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు పి.రామకృష్ణ, శ్రీనివాస రెడ్డి, చైతన్య కార్మిక సంఘం నాయకులు ఎల్.అప్పారావు, ప్రసాద్, కాకినాడ కేంద్ర కార్మిక సంఘాల నుంచి సిఐటియు కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర ఉపాధ్యక్షులు మెడిశెట్టి వెంకటరమణ, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిఎస్.నారాయణ, తోకల ప్రసాద్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి బోడకొండ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబు, ఎఐసిసిటియు నాయకులు నరసరాజు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విచారణ నిలిపనేయాలని నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు

# విచారణను అడ్డుకున్న గ్రామస్తులు

**అధికారులపై నాగులపల్లిలోసర్పంచ్ ఆగ్రహం**

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఇళ్ల లబ్ధిదారుల జాబితాపై నాగులాపల్లిలో మంగళవారం అధికారులు నిర్వహించిన విచారణను గ్రామస్తులు అడ్డుకున్నారు. లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి విచారణ జరుపుకోవాలని నాగులపల్లి సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరి అధికారులకు సూచించారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఈ విచారణకు అధికారులు వచ్చారు. దాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. దీనిపై సర్పంచ్ మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తమ గ్రామంలో సుమారు 6 సార్లు విచారణ చేసి పట్టాలిచ్చారన్నారు. పట్టాలిచ్చి మూడేళ్ల తరువాత రాజకీయ కుట్రలో భాగంగా ఏడోసారి అధికారులతో ఎంఎల్ఎ విచారణ చేయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు అన్నారు. నిబంధనలను పాటించకుండా, లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వకుండా విచారణ ఎలా నిర్వహిస్తారని, సర్పంచ్ రాజేశ్వరి, గ్రామస్తులు అధికారులను నిలదీశారు. రెండు రోజులుగా జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన సుమారు 15 మంది రెవెన్యూ అధికారులతో విచారణ నిర్వహిస్తున్నారాన్నారు. తాము విచారణకు వ్యతిరేకం కాదని, అయితే నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. నాగులపల్లిలో పేదలకు పట్టాలిచ్చిన సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమి గ్రామంలో గల పెద్దల ఆక్రమణలో ఉందన్నారు. వారంతా ఎంఎల్ఎకు ముఖ్యఅనుచరులుగా ఉన్నారన్నారు. లబ్ధిదారుల జాబితాను సగానికి కుదించి పెద్దల ఆక్రమణలో ఉన్న భూమి జోలికి వెళ్లకుండా, ఆ భూమిని పంచుకోవడానికి ఎంఎల్ఎ దొరబాబు కుట్రలు పన్నుతున్నారన్నారు. ఇప్పటికైనా ఎంఎల్ఎ కక్ష సాధింపు చర్యలను మానుకోవాలన్నారు.

# ప్రభుత్వ పథకాల అమల్లో బ్యాంకర్లు కీలకం

ప్రజాశక్తి - కాకినాడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, కార్యక్రమాలు విజయవంతంగా అమలు కావడంలో బ్యాంకులు కీలకపాత్ర పోషిస్తున్నాయని, ఇకపైనా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానందహాల్‌లో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా సలహా కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశాలు జరిగాయి. ఎంపీ వంగా గీత, జెసి ఎస్.ఇలక్కియ, ఎల్‌డిఒ పిఎం.పూర్ణిమ, కన్వీనర్ కె.సాయిమనోహర్, ఎల్‌డిఎం సిహెచ్ఎస్‌వి.ప్రసాద్, నాబార్డు డిడిఎం డాక్టర్ వై.సోమునాయుడు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సిసిఆర్‌సి కార్డుల ద్వారా కౌలు రైతులకు రుణాలు, పశు సంవర్ధక, మత్స్య శాఖ పరిధిలో కెసిసి కార్డుల జారీ, రుణాల మంజూరు, ఎపి టిడ్కో రుణాలు తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ గీత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు డిబిటి విధానంలో అమలు చేస్తున్నందున బ్యాంకు ఖాతా లేని వారికి తప్పనిసరిగా బ్యాంకు ఖాతా తెరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి స్పెషల్‌డ్రైవ్ కింద క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం ద్వారా వచ్చే నెలలో రుణాల మంజూరు, పంపిణీకి పటిష్ట ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. వచ్చే సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వం పిఎం విశ్వకర్మ యోజనను ప్రారంభించనుందని ఈ పథకం ద్వారా 18 రకాల కార్యకలాపాల ఆధారంగా జీవిస్తున్న చేతివత్తి వారికి రుణాలు మంజూరు కానున్నాయని వివరించారు. అదే విధంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలనూ అందించనున్నట్లు ఎంపీ వంగా గీత వివరించారు. జెసి ఎస్.ఇలాక్కియా మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో 54 వేలకు పైగా సిసిఆర్‌సి కార్డులు అందించామన్నారు. వీటిద్వారా ఇప్పటికే రూ. 106 కోట్ల మేర రుణాలు మంజూరయ్యాయన్నారు. రాష్ట్రంలోనే అత్యధి కంగా సిసిఆర్‌సి కార్డులకు రుణాల మంజూరు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో 100 శాతం లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. కెసిసి కార్డుదారులకు రుణాల మంజూరుకు సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జగనన్న పాల వెల్లువ, ఫిష్ ఆంధ్రా పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించినందున రుణాల మంజూరును వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ అధికారులు ఎన్.విజయ్ కుమార్, డాక్టర్ సూర్యప్రకాష్‌రావు, పివి.సత్యనారాయణ, జిల్లా చేనేత, జౌళి అధికారి కె.పెద్దిరాజు, మెప్మా పీడీ బి.ప్రియంవద, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వంగా గీత

## 'పైడా' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పటవల గ్రామంలో దళితుల భూముల్లో అనధికారికంగా వాటర్ ట్యాంకు నిర్మించడమే కాకుండా, దళితుల భూమిని డంపింగ్ యార్డ్‌గా ఉపయోగించిన పైడా ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కమిటీ కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. లబ్ధిదారులతో కలిసి ఈశ్వరరావు మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 1977లో పట్టవలలో సర్వే నెంబరు 486/2, 486/4లో పోరంబోకు భూమిని ఒక్కొక్కరికి 30 సెంట్లు చొప్పున ప్రభుత్వం దళితు లకు ఇచ్చింది. జామాయిల్ మొక్కలను పెంచుతూ దళితులు జీవనోపాధి పొందుతున్నారు. ఈ భూముల్లో పైడా ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం అనధికారికంగా వాటర్ ట్యాంక్ నిర్మించింది. అంతే కాకుండా దళితులకు ఇచ్చిన భూములో చెత్తను ట్రాక్టర్లతో తెచ్చి డంపింగ్ యార్డుగా మార్చేసింది. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆగస్టు 9న తహశీల్దార్‌కు వినతిపత్రం కూడా అందించామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పైడా ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు పట్టాలు ఇప్పించాలని ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మురమళ్ల శ్రీనివాస్, దడాల సుబ్బరాజు, దడాల సత్యనారాయణ, నేల సత్యనారాయణ, వి.అన్నవరం, ఎన్.అప్పారావు ముడికి సాహెబ్, అదృష్టదీపుడు పాల్గొన్నారు



దళితుల స్థలంలో పైడా యాజమాన్యం నిర్మించిన ట్యాంకు

## ప్రసాద్ మృతికి సంతాపం

**పెద్దాపురం :** కట్టమూరులో ప్రముఖ రాజకీయ కుటుంబానికి నర్లజర్ల ప్రసాద్ మంగళవారం మృతి చెందారు. ఆయన తండ్రి నల్లజర్ల కామేశ్వరరావు అనేక దశాబ్దాల పాటు సర్పంచిగా సేవలందించారు. ఆయన భార్య హారతి పెద్దాపురం జడ్‌పిటిసిగా సేవలందించారు. ఆయన కట్టమూరు ఉప సర్పంచ్‌గా సేవలందించారు. మృతి వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబు ఆయన స్వగహానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, పెంటా విజయ్ కుమార్, మాదిరెడ్డి సత్తిబాబు, బిక్కిన శ్రీనివాస్, లక్కాకుల కష్ణ తదితరులున్నారు.

# 1 నుంచి 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'

### ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప

ప్రజాశక్తి - పెద్దాపురం

సెప్టెంబర్ 1 నుంచి 45 రోజుల పాటు జరిగే బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులన్నీ విజయవంతం చేయాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పాశీల వారి వీధిలోని కొప్పుల వెలమ కళ్యాణ మండపంలో టిడిపి ఇన్‌ఛార్జిలు, ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల నాయకులు, కీలక నేతలుతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని పట్టణ, గ్రామాల్లో పాదయాత్రలు నిర్వహించాలన్నారు. ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. ఇంటింటా ప్రచారంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, టిడిపి మండల అధ్యక్షులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు (కోటి), టిడిపి పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, ఎలిశెట్టి నాని, కందుల విశ్వేశ్వరరావు, బొడ్డు ఉదయ్‌కుమార్, చాగంటి గోపాలకృష్ణ, మొయిళ్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్టూ'నిజం'




# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

తెలుగు భాష పరిరక్షణ, ప్రాచుర్యానికి ప్రతి ఒక్కరూ కషి చేసి ఘనమైన వారసత్వ సంపదగా భావితరాలకు అందించాలని కలెక్టర్ కృతికాశుక్లా కోరారు. గిడుగు రామ్మూర్తి జయంతి పురస్కరించుకుని కలెక్టరేట్ కోర్టు హాల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలుగు తల్లి, గిడుగు రామ్మూర్తి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వ్యవహారిక భాషోద్యమం ద్వారా సమాజంలో సర్వజనావళికి సాహిత్య మాధుర్యాన్ని, విద్య, విజ్ఞానాలను చేరువలోకి తెచ్చిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అన్నారు. ఈ సందర్భంగా పద్య, వచన, గేయ, కథ, విమర్శ, అవధారణ, శతక, బాల సాహిత్య ప్రక్రియల్లో విశేష సేవలందిస్తున్న 9 మంది కవులను కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.శ్రీధరరెడ్డి, ఆర్‌డిఒ ఎన్‌వివి.సత్యనారాయణ, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, డిపిఆర్‌ఒ డి.నాగార్జున, పాల్గొన్నారు. లక్ష్మీనారయణనగర్‌లోని ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ, ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు పాల్గొన్నారు. తెలుగుతల్లి, గిడుగు వెంకటరామ్మూర్తి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రచయిత, ప్రముఖ సైకాలజిస్ట్ అద్దేపల్లి ఉదయభాస్కరరావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, తెలుగు శాఖాధిపతి తేజేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి దివాకర్‌రావు పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్** కాకినాడ సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవాన్ని గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించారు. సాహితీస్రవంతి నగర అధ్యక్షులు మార్ని జానకిరామ చౌదరి వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు గనారా సభకు అధ్యక్షత వహించారు. సాహితీస్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు, పిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు వడ్డాది పవన్‌కుమార్ ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. సభాధ్యక్షులు గనారా మాట్లాడారు. "తెలుగుభాషా మాధుర్యం" అనే అంశంపై కవిసమ్మేళనం జరిగింది. ఈ కవిసమ్మేళనంలో గరికపాటి మాస్టారు, బొల్లోజు బాబా, అద్దేపల్లి జ్యోతి, గిడుగు చలపతి, సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి, అద్దేపల్లి ప్రభు, కాలనాథభట్ట వెంకట్రామశాస్త్రి, వి.ఎస్.ఆర్.ఎస్. సోమయాజులు, పద్మావతి, ఇందిర, సత్తిరాజు, వీరబాబు, ప్రభాకరవర్మ, ఇంద్రగంటి, శ్రీపాద ప్రకాశరావు, చింతపల్లి సుబ్బారావు, కామేశ్వరరావు, ఇబ్రహీం, తదితర కవులు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ డి.శ్రీలలిత మాట్లాడారు. గిడుకు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇఒపిఆర్‌డి కె.హరికృష్ణ, సత్యారెడ్డి, ఎపిఒ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు. కాకినాడలో జరిగిన కార్యక్రమంలో మాధవపట్నం గ్రామానికి చెందిన కవి, రచయిత, అంగర గోపాలకష్ణ(కష్ణశ్రీ)ను కలెక్టర్ సత్కరించారు. **గండేపల్లి** మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీ అఫ్ ఫార్మసీ ప్రాంగణంలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్, ప్రొఫెసర్ వైదేహి, డాక్టర్ జి.వేదప్రియ, డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎన్.దివ్య, గ్రంథాలయ అధికారి వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆదిత్య కాలేజీ అఫ్ ఫార్మసీ ప్రాంగణం లో ప్రముఖ హాకీ క్రీడాకారుడు అయిన ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ కె.రవిశంకర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్



తెలుగుతల్లికి, గిడుకు చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న కలెక్టర్

సాయి ప్రియాంక పాల్గొన్నారు. **కాకినాడరూరల్** రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు పండితులు గొట్టుముక్కుల వెంకట సత్య నరసింహశాస్త్రి మాట్లాడారు. తొలితగా తెలుగు తల్లి, గిడుగు వెంకటరామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, ఎస్.శ్రీనగేష్,రామారావు, అడబాల సత్యనారాయణ, రాజా, రాఘవరావు పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలం నీలపల్లి జడ్‌పి హైస్కూల్‌లో హెచ్‌ఎం కె.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో పదో తరగతి తెలుగు వాచకం రచయిత చెరుకూరి వేంకటసూర్యనారాయణశర్మ మాట్లాడారు. తెలుగు బాషాదినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఓలేటి బంగారేశ్వర శర్మ, ఎంఎకె.మంగతాయారు లతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిఎంసి కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కరప** మండలంలోని తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ కె.భీమశంకర్ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి ఎంపిడిఒ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురజనాపల్లి జడ్‌పిహెచ్‌లో హెచ్‌ఎం ఎ.సాయిమోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

## నేరాలు ఘోరాలు

### అరువు ఇవ్వలేదని దాడి

**ప్రజాశక్తి - రౌతులపూడి**

అరువుకు కిరాణా సరుకులు ఇవ్వలేదనే కారణంతో వ్యక్తి దాడి చేశాడు. ఈ ఘటన గిడజాంలో మంగళవారం చోటు చేసుకుంది. గిడజాం గ్రామానికి చెందిన చెక్క వెంకటేశ్వరరావు కిరాణాషాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన జల్లు చిట్టిబాబు మంగళవారం కిరాణాషాపుకు వెళ్లాడు. కిరాణా సామన్లు అరువు అడగగా వెంకటేశ్వరరావు తిరస్కరించాడు. దీంతో ఆగ్రహంతో చిట్టిబాబు అతనిపై దాడికి దిగారు. వెంకటేశ్వరరావు తలకు రక్తపు గాయాలయ్యాయని ఎస్ఐ అబ్దుల్ నబీ తెలిపారు. వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

### గాయపడిన వృద్ధురాలి మృతి

**ప్రజాశక్తి - చాగల్లు**

బైకు అదుపుతప్పి కింద పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందిందని చాగల్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కొవ్వూరు మండలం పంగిడి గ్రామానికి చెందిన ఎం గంగమ్మ(60) ఈనెల 25న బంధువు వెంకట్రావుతో కలిసి నిడదవోలు దేవాలయానికి వెళ్లింది. చాగల్లు మండలం ఎస్.ముప్పవరం గ్రామానికి వచ్చేసరికి వెనక కూర్చున్న గంగమ్మ ప్రమాదవశాత్తు కింద పడిపోయింది. తలకు బలమైన గాయమైంది. వెంటనే ఆమెను నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో తరువాత కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గంగమ్మ మృతి చెందింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ హుస్సేన్ తెలిపారు.

# ఇళ్ల స్థలాల సమస్యలపై కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాశక్తి - పెద్దాపురం**

ఏటిపట్టు లోని 11 గ్రామాల ప్రజల ఇళ్ల స్థలాల సమస్యలపై కరపత్రాన్ని మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దాపురం నియోజకవర్గం పర్యటనకు వచ్చిన సందర్భంలో హడావుడిగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన అధికారులకు ఏటిపట్టు 11 గ్రామాల పేదల ఇళ్ల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఇళ్ల స్థలాలను ఇచ్చిన అధికారులు ఈ 11 గ్రామాల ప్రజలకు మాత్రం 15 కిలోమీటర్ల దూరంలో రాళ్లు, రప్పలతో ఉన్న ప్రాంతంలో ఇళ్ల స్థలాల కేటాయించడం అన్యాయం అన్నారు. దూర ప్రాంతంలో ఇచ్చిన స్థలాల వద్దకు వెళ్లలేక, వాటిని వద్దనలేక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారన్నారు. పట్టాలు ఇచ్చి 3 సంవత్సరాలు గడిచినా నేటికీ లబ్ధిదారులను అక్కడకు ఎందుకు పంపించలేకపోయారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఏ గ్రామంలో లబ్ధిదారులకు ఆ గ్రామ పరిధిలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి కేదారి నాగు, నాయకులు పాపేశ్వరరావు, సిరపరపు శ్రీనివాస్, జి.సత్తిబాబు, జి.వీరబాబు, డి.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

# లక్ష్య సాధనకు కృషి చేయాలి

### ఆదిత్య వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి

**ప్రజాశక్తి - గండేపల్లి**

లక్ష్య సాధనకు విద్యార్థులు కృషి చేయాలని, లక్ష్యసాధనలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు కావాల్సిన సామర్థ్యాన్ని తాము అందిస్తామని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల 2023-24 విద్యాసంవత్సరం బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించిన సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్య అనేది పరుగు పందెం లాంటిదన్నారు. ఈ పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ స్థానం ఉండవని ఎంత వేగంగా పరిగెత్తుతావు, ఎంత దూరం పరిగెత్తుతావు అనేది మాత్రమే ఉంటుందన్నారు. ఆదిత్యలో చేరిన అధిక శాతం విద్యార్థులు పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారేనన్నారు. వారి లక్ష్యం మంచి కార్పొరేట్ ఉద్యోగం అయితే, ఆ కలల సాకారానికి ఆదిత్య సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ఆదిత్యలో గత సంవత్సరం విద్యార్థులు సాధించిన ఉద్యోగాల గురించి వివరించారు. రూ.4 లక్షల వార్షిక వేతనంతో మొదలు రూ.19 లక్షల అత్యధిక వార్షిక వేతనం గల సుమారు 2,600 ఉద్యోగాలను విద్యార్థులు సాధించారని తెలిపారు. ఆంగ్లంపై పట్టు సాధించాలని, ఇంజినీరింగ్ సెమిస్టర్ విధానంలో జరుగుతుందని కావున 75శాతం అటెండెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ డోలా సంజయ్, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, విభాగాధిపతులు డాక్టర్ సెల్వకుమార్, డాక్టర్ జి.చిన్నారావు, ఆదిత్య టెక్నికల్ హబ్ సిఇఒ బాబ్జి నీలం పాల్గొన్నారు. సుమారు 1000 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు రచయిత డాక్టర్ కెవిఎస్‌జి.మురళీకృష్ణ ప్రసంగం ఎంతగానో ఆకట్టుకుంది.



మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

## యానాం వార్తలు



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ అశోక్

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి - యానాం**

యానాంలో పలు అభివద్ధి పనులకు యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. గోపాల్ నగర్‌లోని ఫ్రెంచ్ చానల్ వాల్, రోడ్డు నిర్మాణం, కనకాల పేట ఇండోర్ స్టేడియం క్రికెట్ నెట్ ప్రాక్టీసు గ్రౌండ్ ఏర్పాటుకు ఎంఎల్ఎ గొల్లపల్లి, పరిపాలనాధికారి మునుస్వామి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంఎల్ఎ జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థులకు రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. కాసేపు వాలీబాల్ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ ప్రగాశం, ప్రజాపనులశాఖ ఇఇ వీరసెల్వం తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాద బాధితులకు పరిహారం అందజేత

**ప్రజాశక్తి - యానాం**

తాళ్లరేవు బైపాస్ రోడ్‌లో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు అపెక్స్ కంపెనీ మంగళవారం నష్టపరిహారం అందించింది. తొమ్మిది మంది కుటుంబాలకు సంబంధించి ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షలు చొప్పున చెక్కులను కంపెనీ ప్రతినిధులు అందించారు. ఒక్కో కుటుంబానికి రూ.5.50లక్షలను కంపెనీ ప్రకటించగా రూ.3లక్షలు చొప్పున అందించారు. మిగిలిన రూ.2.50 లక్షలను బ్యాంకు ఖాతలకు జమచేస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. నష్టపరిహారం అందేవిధంగా కృషి చేసిన యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కు బాధిత కుటుంబాలు ధన్యవాదాలు తెలిపాయి.



చెక్కు అందిస్తున్న సంస్థ ప్రతినిధులు



ఏర్పాట్లను పరిశీలస్తున్న కలెక్టర్, ఎస్‌పి తదితరులు

### నేడు జగ్గంపేటకు సిఎం జగన్ రాక

**ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్**

జగ్గంపేట నియోజకవర్గ ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహాన్ని పురస్కరించుకుని బుధవారం సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి వస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చంటిబాబు మాట్లాడుతూ తన కుమార్తె పద్మశ్రీఅన్నపూర్ణ వివాహం ఈనెల 30న జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిఎం జగన్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్‌పిలు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపిపి తోట రవి, జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, నాయకులు జనపరెడ్డి బాబు, కుంచే రాజా ఉన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు

### రానున్న ఎన్నికల్లో టిడిపిదే గెలుపు

**ప్రజాశక్తి కాకినాడరూరల్**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిదే గెలుపు అని శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు యనమల రామకృష్ణుడు, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. కాకినాడ జిల్లాలో జోన్-2 టిడిపి నాయకుల విస్తత స్థాయి సమావేశంలో పాల్గొనేందుకు సెప్టెంబర్ 2న చంద్రబాబు రానున్నారు. ఈ సమావేశం నిర్వహణకోసం మంగళవారం స్థానిక తిమ్మాపురం అక్కా ఎంఎస్ఎన్ క్యాంపస్ ఎదురుగా ఉన్న మీసాల రాజు ఖాళీ స్థలంలో జోన్-2 సభకు వారు భూమిపూజ నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు చేపట్టే వ్యూహాలను చంద్రబాబు ఈ సభలో దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, నాయకులు పిల్లి సత్యనారాయణ, పెంకే శ్రీనివాసబాబా, మీసాల రాజు, ఏసుదాసు పాల్గొన్నారు.

### 'చంద్రబాబుతోనే సంక్షేమ పాలన'

**ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్**

రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ప్రజా సంక్షేమ పాలన కావాలన్నా టిడిపితోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. పార్టీ చేపట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై టిడిపి కార్యాలయంలో మంగళవారం వనమాడి అధ్యక్షతన కాకినాడ సిటీ నియోజకవర్గ విస్తత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. 1నుంచి అక్టోబర్ 15వరక జరిగే ఈ కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ నియోజకవర్గ పరిశీలకులు నాగిడి నాగేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గ్రంథాలయం ప్రారంభం

**ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్**

పోలీస్ వెల్ఫేర్ పాత జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో గ్రంథాలయాన్ని ఎస్పి ఎస్.సతీష్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోలీసు సంక్షేమంలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పిల్లలు పోటీ పరీక్షల నిమిత్తం తర్ఫీదు పొందేందుకు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాంశాలను, పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ పుస్తకాలను ఈ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. వీటినిపూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి ఎఆర్‌బి.సత్యనారాయణ, సెబ్ అడిషనల్ ఎస్పి ప్రేమ్‌కాజల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న ఎస్పి



# షాపుల అద్దె పెంపుదలపై కౌన్సిల్‌లో రగడ

**ప్రజాశక్తి - పెద్దాపురం**

మున్సిపల్ షాపుల అద్దె పెంపుదల అంశాన్ని కౌన్సిల్‌లో చర్చించకుండా మళ్లీ ఎజెండాలో ఎలా పెట్టారని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులను నిలదీశారు. చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన మంగళవారం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో కౌన్సిలర్లు ఆరేళ్ల వీరరాఘవ, విడదాసరి రాజా, త్సలికి సత్యభాస్కరరావు మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో వ్యాపారాలు సక్రమంగా జరగక మున్సిపల్ షాపుల లీజు దారులు అవస్థలు పడుతున్నారన్నారు. ఈ తరుణంలో అద్దె పెంచుతూ గత నెల కౌన్సిల్ ఎజెండాలో పెట్టినప్పుడే ఈ అంశాన్ని వాయిదా వేశామన్నారు. మళ్లీ ఈ నెలలో కౌన్సిల్‌కు తెలీకుండా ఈ అంశాన్ని ఎందుకు ప్రవేశపెట్టారని అధికారులను నిలదీశారు. కౌన్సిల్ మాటకు విలువ లేకపోతే కౌన్సిల్ ఎజెండాలో అంశాలు పెట్టవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ సురేంద్ర వివరణ ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ విలువలు, నిబంధనల ఆధారంగా నూతన అద్దెలను పెంచుతూ ఈ జెండాలో అంశాలను పెట్టామన్నారు. దీనిపై కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ అంశానికి సంబంధించిన 2, 3 అంశాలను వ్యతిరేకించారు. దీంతో ఈ అంశాలను వాయిదా వేశారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ కౌన్సిలర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి తెలియజేసి న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ అభివృద్ధి పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ డిఇఇ ఆదినారాయణరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, కౌన్సిలర్లు, కో- ఆప్షన్స్ సభ్యులు పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

# 'జగనన్న తోడు'తో వ్యాపారులకు రుణాలు

### హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు

**ప్రజాశక్తి -సామర్లకోట రూరల్**

రాష్ట్రంలో చిరు వ్యాపారులకు జగనన్న తోడు పథకం ద్వారా వత్తిడి లేని రుణాలు అందిస్తున్నట్టు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని 400 మంది చిరు వ్యాపారులకు రూ.40 లక్షలు రుణాలను ఆయన మంగళవారం అందించారు. స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో చిన్న రుణం పొందాలన్నా బ్యాంకుల చుట్టూ, మధ్యవర్తుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. బ్యాంక్ రుణాలు అందకపోతే వారపు వడ్డీ వడ్డీ వ్యాపారులు ఆశ్రయించాల్సి వచ్చేదన్నారు. ఫలితంగా తీవ్రమైన ఒత్తిడి ఉండేదన్నారు. చిన్న వ్యాపారుల ఇబ్బందులను గమనించి జగన్ ప్రభుత్వం నేరుగా బ్యాంకులతో మాట్లాడి వారి అవసరాలను తీరుస్తూ అండగా నిలుస్తుందన్నారు. రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుల వద్ద నమ్మకాన్ని సంపాదించు కుంటే భవిష్యత్‌లో మరింత ఎక్కువ మొత్తం రుణాలు. పొందే అవకాశం ఉంటుందన్నారు. దీన్ని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్లు ఊబా జాన్‌మోసెస్, గోకిన సునేత్రా దేవి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.



వ్యాపారులకు చెక్కు అందిస్తున్న దవులూరి దొరబాబు

### వాకర్స్ క్లబ్ సేవలు మరువలేనివి

**ప్రజాశక్తి- యు.కొత్తపల్లి**

క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్న విద్యార్థులకు వాకర్స్ క్లబ్ అందిస్తున్న సేవలు మరువలేనివని ఉప్పాడ కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్‌ఎం అన్నారు. ప్రపంచ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఇటీవల కాకినాడ స్పోర్ట్స్ క్లబ్‌లో నిర్వహించిన హాకీ ఆటలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాలలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ సభ్యుల్నుఉ ఆహ్వానించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కొవ్వూరి విజయను సత్కరించారు. వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు సిహెచ్.సతీష్ ఇచ్చిన సలహాలు మేరకు రానున్న రోజుల్లో విద్యార్థులకు మరిన్ని ఆట వస్తువులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు బంధన మణికంత, జగన్, బొబ్బిలి అర్జున్ కుమార్, స్పోర్ట్స్ అధ్యక్షుడు డానియల్ పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

### నీలపల్లిలో ఘనంగా క్రీడా దినోత్సవం

**ప్రజాశక్తి - తాళ్లరేవు**

హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నీలపల్లి హైస్కూల్లో హెచ్‌ఎం కె.రాధాకృష్ణ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ కాశి కరుణతో కలిసి ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేశారు. జాతీయస్థాయి కర్రసాము, కుడో బాక్సింగ్ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఇంధన మణిదీప్ పుల్లయ్య, ఎలిపే శశి గోపి వరుణ్, కాటూరి చైతన్య, రేవు శ్రీలక్ష్మిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఫోటో: టి ఎల్**

### డయల్ యువర్ కలెక్టర్ అర్జీలను పరిష్కరించాలి

**ప్రజాశక్తి - కాకినాడ**

ప్రజల సమస్యల్ని నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నామని, ఫోను ద్వారా తెలియజేసిన సమస్యలను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. 13 మంది నుంచి ఫోన్‌లో వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడారు. సమస్యలను సంబంధిత శాఖలకు పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.శ్రీధర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి పాల్గొన్నారు.

### ఓటర్ నమోదుకు 6,652 దరఖాస్తులు

**ప్రజాశక్తి - పెద్దాపురం**

నియోజకవర్గంలోని 200 పోలింగ్ బూత్‌ల పరిధిలో కొత్తగా ఓటు హక్కు నమోదుకు 6,652 దరఖాస్తులు అందాయని తహశీల్దార్, సహాయ ఎలక్ట్రోరల్ అధికారి జితేంద్ర అన్నారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఓటర్ లిస్టుల ఇంటింటా సర్వేపై బిఎల్‌ఒలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయిన వారికి సంబంధించి 7,746 దరఖాస్తులు, ఓటరు లిస్టులో మార్పులు, సవరణలకు సంబంధించి 8,473 దరఖాస్తులు,నియోజకవర్గ వెలుపల చిరునామా మార్పు కోసం 8,196 దరఖాస్తులు అందాయన్నారు. వీటిపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన చర్చించారు.

# 'మిత్ర బృందం' ఆధ్వర్యంలో పాలీన పుట్టినరోజు

**ప్రజాశక్తి- కాకినాడ**

మిత్ర బందం సేవ సంఘం, చేయూత స్వచ్ఛంద సంస్థ సమక్షంలో అనూసూరి పాలీన 10వ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర బందం సేవ సంఘం అధ్యక్షులు కాదా రామకృష్ణ మాట్లాడారు. తమ సోదరుడు అనసూరి సువర్ణరాజు, సాయి లక్ష్మి దంపతుల కుమార్తె చిన్నారి అనసూరి పాలీన పుట్టిన రోజును తమ పర్యవేక్షణ లో నిర్వహించడం ఆనంద దాయకమన్నారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు మరెన్నో నిర్వహించేందుకు తమ బృందం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి చిన్నారులకు పంచారు. అనంతరం 40 మంది పిల్లలకు రెండు నెలలకు సరిపడేలా కాస్మెటిక్స్, టవల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.రవి కుమార్, కార్యదర్శి ఎం.ఎ.హలీం, మిత్ర బందం సభ్యులు గణేష్, సుహాష్, నవాజ్, స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జగన్నాథపురంలో గల రైన్ బో ఆశ్రమంలో కూడా పాలీన పుట్టిన రోజును నిర్వహించారు. 35 మంది పిల్లలకు పాదరక్షలు, వాటర్ టిన్నులు, డోర్ మ్యాట్లు అందించారు. రైన్ బో ఆశ్రమం అధినేత నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.





అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలస్తున్న కేంద్ర బృంధం

### పథకాల అమలుపై కేంద్ర బృందం సంతృప్తి

**ప్రజాశక్తి - పెదపూడి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం సంతప్తి వ్యక్తం చేసింది. మంగళవారం రామేశ్వరంలో కేంద్ర ప్రత్యేక బృందం పర్యటించింది. రైతు భరోసా కేంద్రం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, అంగన్‌వాడి కేంద్రాలు, నాడు-నేడులో అభివృద్ధి చేసిన పాఠశాలలు, జలజీవన్ మిషన్‌లో నిర్మాణం అవుతున్న మంచినీటి పథకాలు, తదితర అభివృద్ధి పనులను బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ కొటికలపూడి చిన్నబాబుని కమిటీ అభినందించింది. ఈ సందర్భంగా సర్పంచ్ చినబాబు మాట్లాడుతూ అనపర్తి ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సహకారంతోనే రామేశ్వరంలో ఇంతటి అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ బృందంలో అవిల్ కుమార్, ఆశీమ, అమిత్ బోరా, మనీష శాని, నాకుల్ శర్మ, పవన్ పాండే తదితరులు ఉన్నారు. ఈ బందానికి నోడల్ అధికారి ఎంఎస్ఎన్.రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అచ్చిరాజు, దేవస్థానం కమిటీ చైర్మన్ గంగుమళ్ళ సుబ్రహ్మణ్యం తదితరులు స్వాగతం పలికారు.